

# మోహాల బజారు

శ్రీ పూడిపెద్ది వెంకటరమణయ్య

అబ్బ! ఏందొమ్మి! ఆడువాళ్ళ చెక్కిళ్లు మగవాళ్ళ భుజాల రాపిడిని తెల్లపడి ఎఱ్ఱబడి ఆలేత యెండ తళుకులో మిలమిల లాడుతున్నాయి. చేత సజ్జో చేతి క్రింద తట్టో, చెవుల రింగులూ చెంపకురుల జార్పులూ, బర్మాసాండల్సు చిటుకుబొటుకు చప్పుడుతో ఒయారపు నడకలూ—ఆడువారెందరోనూ మగవారందరూ ఉంటారు – కూరాకులమ్మే కోమలాంగితో అశ్లీలం ధ్వనించే అపార్థం స్ఫురించే అల్లిబొల్లి బేరాలాడు తున్నాడొకడు. ముంగొంగులో ముడిచికొన్న గ్రుడ్లను పరీక్షించు నెపమున ఆయువతి గాజుల ముంజేయి కాస్త మెత్తిగా మును వ్రేళ్లనదిమి పెడకు తొలగిస్తున్నాడింకొకడు. అనవసరంగా కన్నులెగుర వేసి వికావిక నవ్వి నాట్యం చేయడానికి తీసిన తమాటీపండు నామె మీదికి ఒయ్యారంగా విసిరి ఊలపాట పాడుతున్నాడింకో కోడెగాడు.

ఆ బేరగాండ్ర వెల్లువలో కొట్టుకొనివచ్చే – ఇలాంటి బురద బుంగలు, నాచుకొట్టెలు ఘాటికి పోయిన దుంగలు – ఎన్నో! ఎవరికి కావాలి? ఎవరు గుర్తించేరు? ఆదొమ్మిలో ఎన్ని శరీరాలు తెగిన చితారు తీవల్లాగు జల్లు మంటున్నాయో – ఎన్ని హృదయాలు – దడదడదాట్లు వేస్తున్నాయో – ఎన్ని జతల చూపులు పెనవేసుకొని పెనగులాడుతు న్నాయో, ఎవరు గుర్తించగలరు.

ఆమె నీలి కొప్పు నిగనిగ లాడుతుంది. వీని మీసం వింతతిరుగులు తిరుగుతుంది. ఆమె చేయి చాటున చిఱునవ్వొలుకుతుంది. ఈతడు పలుకరింపు నెపమున పకపక నవ్వుతాడు – వీరి నడుమ సూటిగా కోలగొట్టినట్టు వస్తారు. పానకంలో పుడకల్లాగు పనే ప్రధానంగా, కూరకొనడమే పరమావధిగా, కాలమే ప్రాణంగా – వస్తువు నాణెమే లక్ష్యంగా – వారు మనో చూడ్కుల కడ్డు తగులుటకే గాని మరేమీ విశేషము లుండవు నారిలో. ఆ విశాలమ్మైన బజారులో ఎన్నితట్టలు లేవు? ఖూరగాయలు

మోసికొనుటే వాని పని. వీరునూ అంతే - వారి ఊసు మన కక్కర లేదు. విలాసవతులు వింతపురుషులు - బేరంలో త్యాగం - పెనగులాటలో ప్రేమ - వైరంలో మైత్రి - మదనునకు గానీ రూపముంటే వానిసందడక్కడ చూడాలి. అక్కడెగురు తున్నాయి మన్మథ బాణాలు - విలాసవతుల కొప్పులు దూసుకొని బేరగాళ్ళ వ్రేళ్ళను మూసికొని. ఎక్కడికక్కడికే పూపం దిల్లు కడుతున్నాయి, పూవుటీరాలు తీరుస్తున్నాయి - పుష్ప శయ్యలు కూరుస్తున్నాయి - ఆ అంపశయ్యకొక్క భీష్ముడు దొరకక పోతాడా, కనుబొమ లెగరేసుకుంటూ కాయజుడు దసరా పండుగలో పసివాని లాగా అంగడంతా తిరుగుతున్నాడు - వాని బాణాలన్నీ వాడిగా గురి తప్పకుండా దూసుకు పోయయా? అంతదొమ్మిలోకీ గురి పెట్టేడు కాబట్టి ఆతడు గుర్తించి వేసుక పోయినా తరుచేదో హృదయాన్ని తాకుతూంది బాణం. సూదికొన గల నవమల్లికలు - కొన్ని పెడబడతాయి కొన్ని రాలి పోతాయి - కొన్ని సత్వం చాలక నిలచి పోతాయి - కొన్ని కఠినస్థలాలతాకి ఎదురు తిరుగుతాయి. అందుకే ఆరోసరోసలు - కసరులు తిరుగుబాటులూ తిట్లూ, కేవలమానందం ఎక్కడా ఉండదుగా.

ఇటూ అటూ అరుగుల మీద బారులు దీర్చిన కూరలదుకాణాల నడుమ మూరెడు వెడల్పు త్రోవలో బేరగాండ్రు పచారు చేస్తున్నారు. ఆత్రోవ నడచు బేరగాడికి ముందు యువతి వెనుకయువతి కుడివైపో యువతి - ఎడమవైపొక యువతి ఈ నలుగురిలో జాతి భేదం వయోభేదం - రూపభేదం విలాసభేదం - అన్నిటికంటే గూఢమైనా ముఖ్యమయిన గుణభేదం - ఎన్నిరకాలో ఎన్ని అంతరాలో ఉంటాయి - చూపులకు - శరీరానికి - మనసుకూ తరుణానికి కూడా చేయి మునిగిన పని - ఆతడడుగులు పెట్టుట చటుక్కున ఆపితే యువతి భారం మూపున బడ్డాదన్న మాటే. చటుక్కున వెను దిరిగాడా ఆమెనోటి తమలపు వాసనో, పొగాకు వాసనో, కురుల గొజ్జగి తైలపు వాసనో కొబ్బరినూనె గబ్బో వాని ముక్కురంధ్రముల బడవలసినదే. వారు ముఖాముఖి ఇటుకాదటు అటుకాదిటు అని ఒకరికొకరు త్రోవచేయుటకు మారుగా ఇరువురు నొకే ప్రక్క కొసలి త్రోవ కడ్డగుటయు - సవిలాసములయిన మందహాసములో, సాంప్రదాయ విరుద్ధములయిన బొమముళ్ళో తారుమారగుటయు - పెంకె చూపు దాటుటయును - అతి తరచుగా ఉంటాయా బజారులో.

ఆ వాసనలకు తోడు - నాచువాసన పసరు వాసన, పండువాసన, ఘాటువాసన నీచువాసన మాంసపువాసన అన్నిటినీ మించి కడుపులోని ప్రేవులు కదలించే చేపలవాసన - దూరముగా నున్న వానికీ వాసన వలన కడుపులోని ప్రేవులు కదలి పోతని చెరువగా నున్న వాని కా నిర్జీవ జలచరసముదాయం చిన్నా పెద్దా కలసి జాలిగ ప్రసరించే ఆగాజు చూపులు కడుపులో ప్రేవులు కదలిస్తాయి.

అవి కోడిగుడ్లు - ఆపెద్దవి బాతులగ్రుడ్లు వానిని చూచేవి బాబాకరపు గ్రుడ్లు - ఇక్కడ బిభత్సం లేదు - తక్కిన చోట్ల - వాడి, తల వాల్చిన తోటమొక్కలు - తెగి మేనువిచ్చిన దోసకాయలు - కోతవేడి మూడిక వెంట నీర్గార్చు కన్నులు లేని కాయగూరలు - తెగగొట్టు మాంసఖండములు - దేవురించు చేపల పొల్ల

సులు. ఇక్కడ అదిలేదు – లాలిత్యం ధావళ్యం సృష్టి సౌందర్యం – సున్నకు అందం – నున్నమునకు తళుకు – ఇంతటి బీభత్సంలో ప్రదర్శించే ఆశృంగారం సలక్షణమయిన సహాయ రసం లేక కాబోలు రాణించ లేదు – లేత చందల చేతులు – రాగి – ఇత్తడి ఉంగరాల వ్రేళ్ళు – పెద్ద మెట్ట చాటున పచ్చబొట్టుతో మెరసిపడే చెక్కిలు – చీకటి తీవలు వ్రాకే నొసట ఎఱ్ఱని కుంకుమపు బొట్టు. ముతుగ కోకలో నుండి సైతము పైకి స్ఫుటముగ తోచే వక్షువు భుజాలు ఎఱ్ఱని గోరంట వ్రేళ్ళతో తెల్లని కోడిగ్రుడ్లను నాడెం చేస్తూంది. దాని పేరు సుందరి– అందరూ దానిని సుందీ అని పిలుస్తారు – కాపుటింటి పడుచు – కాస్తకలిగిన యింటి కోడలు.

బజారు చెయ్యాడ మంటారు; బజారు నకుబోయి కావలసిన కూరగాయల్లు కొని తెచ్చు కొనుటకు – బజారు చేసికొనడ మొక సంసారి లక్షణము – బట్టలుతికి కొనుట కొందరిలో గౌరవ చిహ్నం. పెద్దయింటి ఉద్యోగస్తుడు సొంతముగ కూరకొని మోసికొని వచ్చుట సుస్వభావ చిహ్నం – గర్వి కాదనుట – ఇవి ఆచారాలు.

ఒకేతూరి బేరమాడ వచ్చిన ఇద్దరు ముగ్గురూ ఒకే తట్టలో నుండి కూరగాయలో కోడిగ్రుడ్లో మంచివి ఏరికొని వాసిని చిక్కీ, ఊచీ, నాడెంచేసి; తరువాత బేరమాడి ఖరీదు నిర్ణయించడం సాధారణంగా జరుగుతూ ఉంటుంది. అవికావివి ఇవికావవి అని ఆ బేరగాండ్ర చేతులా తట్టలో త్రోట్టుకొని త్రోపులాడుటయు, ఒకే వస్తువు కోసమూ యిరువురి వ్రేళ్ళు పెనగుటయు కూడ జరుగుతుంది.

కోటయ్య దూరంగానే నిలబడ్డాడు–ఆ ప్రక్క తట్ట దగ్గర నిలచిన వాడు – గూడారు సవరించికొనుచు, గల్లా లాల్చీ త్రాటి కొనకుచ్చు సరిచేసు కుంటూ పుంజు తోకవలె చెవుల మీదికి వంగి వ్రేలే, గేరా, చెవుల వెనుకకు దిద్దికొనుచు – ఎడమ చేత కుడి మీసము కొనదేరపి చుట్టుచు – ఇపుడీ తట్టి వైపు దృష్టులు సారించేడు. ఏమో ఎక్కడ మంచి వస్తువున్నదో! వాని చూడ్కులు చరించేయి – ఈ



తట్టమీది గ్రుడ్లూవాని నేరికొనే సుంది వ్రేళ్ళూ గాజులు పగడాల కుతిగంటు మెడా – నలిమెట్టూ, నిగనిగలాడే ముఖమూ – ఆ పెద్దకనురెప్పలూ;

'ఏమిటుంటుంది చెప్మా ఆడువాళ్ళ కన్నులలో, ఏదో సౌందర్యం. ఏదో సున్నితం, ఏదో లాలిత్యం – ఏముంటేనేం ఎలాంటి హృదయాన్నీ తమ కొనలతో చిక్కబట్టేస్తాయి –" ఆలోచిస్తూ సుంది చేరువకు వచ్చు నిలబడ్డాడు కోటయ్య.

సుంది వానిని చూడలేదు – గ్రుడ్ల నాడెంతో లీనమయి పోయింది. ఏవో మాటలా గ్రుడ్లమ్మేదానితో ఆడుతూంది. కోటయ్య ఫిడేలు పాటలా వింటున్నా డామె మాటలు. వాని హృదయ మప్పుడే శ్రుతి పడుతూం దా మాటలకు. తన మోకాళ్ళు కూర్చున్న ఆమె తలయంత చేరువగ నిలచి, ఆమె చికురాల తళుకూ, చెక్కుల చెళుకూ తనవే అన్నట్టా త్రాగా అభిమానంగా చూడడం మొదలు పెట్టేడు. ఎందరు ప్రజ – వారిలో తన బంధుగులెవరో, ఆమె చుట్టా లెవరో! ఆజంకేనా వానికున్నట్టు లేదు. తానూ సుందీ తప్ప ఇక నన్యజీవచలనమే ఆ పరిసరాల నున్నట్టు వాడు గుర్తించలేదు. ఎలుకను చూచిన పిల్లిలాగు వాని కన్నులు ఆ పట్టపగటి వెలుగులో మెరసేయి – ఒడలు రెండింతలుగా పులకరించింది. భుజము మీాది ముతుక తుండు గుడ్డ జారిపోతూంది – వంగేడు – మెల్లగ చప్పుడు చేయకుండ సర్దుసర్దుగ దొంగలాగు – ఏమో ఎందుకు వంగేడో – ఆ యిద్దరూ అన్నా చెల్లెలో లేక ఆలూమగలో – ఒకగూటి పక్షులేమో! ఎవరికి కావాలి – ఇంతకూ ఇతర కార్యదీక్షలో నుంటారు కాదూ? ఇందరూ కూడాను! వాని పెదవు లామె చెక్కులంటా వంగేడు – వాని యూర్పుల వెచ్చదన మామె నొసటి మీాదికి ప్రాకే ఉంటుంది. వాని యూర్పుల గుసగుస లామె చెవిలో కదలేఉంటాయి – ఆమె మాత్రం నిర్లక్ష్యంగా కోడిగ్రుడ్లే గురిగా బేరమాడుతూంది – ఇందరిలో ఇంత పనికి సాహసిస్తాడా? మన మలాగ అనుకొని ధీమా పడకూడదు. అలాంటి – ప్రేమ దాచికోలేని వెంగలప్పలూ ఉంటారు – ఆ సమయంలో ఇతరుల అలుకకులుకులతో వారికేమీా ప్రసక్తి ఉండదు. భావి ఎలా గుంటుందన్న ఆలోచనే ఉండదు – అన్నిటినీ అలికేసి తీర్చిన రంగవల్లిలాగు ప్రస్తుతమే చూస్తారు – ఇంతలో చప్పున లేచి నిటారుగ నిలచి ఏమీా ఎరుగనట్టు పెడకు తిరిగి మీాసం పెని పెట్టుకుంటూ క్రీగంట చూస్తూ సుంది వేపు – అనవసరంగా ఇంకోవైపు – అమాయిక విగ్రహంలా గలా నిలచి పోయాడు – సుందికి మూరెడు దూరంలో. వచ్చీ పోయే ప్రజ వారిరువురినీ రాచి కొనే వచ్చి పోతున్నారు – ఏమో! కదలుతూన్న గాలి నెంత లక్ష్యపెట్టేడో ఆ ప్రజనూ అంతే లక్షించేడు కోటయ్య. సుంది ఇంతలో బేరం ముగించి ఎంపుడు గ్రుడ్లను సజ్జలోకి ఎక్కించి వాసి వెల చెల్లించి చప్పున లేచి సజ్జచేత్తో పట్టుకొని గృహోన్ముఖియై చేరువనే చేయెత్తు పొడవున నిలచిన కోటయ్యను చూచింది.

ఈ పయి కథ సుందే చెబుతుంది. స్వానుభవాన్ని చక్కగా పూస గ్రుచ్చినట్టామే చెప్పాలి. వినండి.

మిన్ను విరచుకో కన్నులు తెరచుకో, మీాద పడ్డట్టనిపించింది – ఆ విగ్రహమూ ఆకోర చూపులూ నా కంటపడగానే! తూనిక తప్పిన శరీరాన్ని కాస్త అదలించుకొని సజ్జ సర్దుకొనే నెపాన క్రిందికి నాచూపులు మరలించు కొని – ఎమో! ఆతడెందుకు నిలబడ్డాడో! మన త్రోవ

మందీ, వాని త్రోవ వానిదీ – ఏలు కోటిప్రజ ; ఎంతో సందడి ! పట్టపగలూను, ఏం భయం. ఇలా భయపడకూడదు – మన మనసు మంచి దయితే లోకమంతా మంచిదే అంటారు. ఇన్ని ఊహాలూ అప్పటి కప్పుడే మెరపు లాగు గాలి బరపు లాగు నా హృదయం లో పొడమేయి. ధీమాగా అడుగులు వెడుతూ – ఎడమ చేత సజ్జ పట్టుకొని కుడివైపునకు తల వాల్చి – కొసచావని భీతితో వానికోరమీసముల ముఖం చూచీ చూడ నట్లు క్రీగంట చూచి ఇంటికి పోయే తహతహలో నడువ నారంభించేను. కొన్ని అడుగులు పెట్టి ఏదో నెపాన వెనుకకు చూచేను – నాకు చేరువనే క్రీనీడ లాగు నడుస్తూన్న వాని చూపులు నాచూపులను తారసిల్లేయి. ఏదో పెంకెతనమున్నట్టనిపించిందా చూపులలో. వాని ముఖం తేరి చూడగనే నా కొడలు జల్లు మంది. చిక్కుడు తీగ లాగు నా శరీరం వడకింది. చూపులు ప్రసరిస్తూ కూడా ఏవస్తువునూ గుర్తించ లేక పోయేయి. నిలువడానికి కాళ్లూ చేయికావు. నడవడాని కడుగులు తడవాటులో తత్తరిల్లుతున్నాయి – సజ్జ బరువుగా పిక్కను వాస్తూంది – ఊర్పులు భారంగా గుండెను రాస్తున్నాయి – ఒడలిలో పైకుబకలేని వడకు ప్రారంభమయింది. వెనుకకు మరి చూడడం మానేదాం– చూస్తే గదా భయమని భుజాలు చెక్కులంటా ఎత్తి ముందుకు ముడిచికొని మానసిక వేగంతో మార్కట్టు దాటి ఈవలకు వచ్చేను. వాడు నాకు కనబడలేదు. సజ్జ నేలను దింపి సడలి పోయిన కొప్పు సవరించి ముడుచుకొని కాళ్ళబడే కట్టుకొంగు కాస్త ఎగగట్టి కొని వంగి సజ్జ చేత పుచ్చుకొని వడివడి వెడలి పోదామని ఇటు తిరిగేను. ఎడ్డెనవ్వూ గారపట్టిన పండ్లిగింలింపూ నల్లనిచెక్కులూ, వాని మీసాల మరీ నల్లని మీసముకొనలూ, సన్నని నుదురూ చెదరిన గేరా, చిన్నవయినా తీక్ష్ణంగా ఉన్న కన్నులూ వాడూ భయంకరంగా ప్రత్యక్ష మయేడు. లాల్చీ త్రాటికుచ్చు మునువ్రేళ్లలో తడుముతూ అదుముతూ వికారంగా సకిలించేడు. ఒడలు విరచికొని ఆవులించేడు. ఆవులింతలో నవ్వేడు కిసుక్కున–ఆ చిన్న కను రెప్పల నేకవిధములుగా అల్లార్చేడు – మూతి కుడిమూల, ముక్కుపుట మంట ఎగచొనిపేడు. సూది గడ్డపు కొన కొనగోట గోకి కొనునట్ల భినయించేడు – ఆదరంగా నెలల పిల్లను బుజ్జగించి రమ్మన్నట్టు తల యూచేడు – నాజీవం వ్రేళ్ళలోకి కదలి పోయినట్టయింది. అధైర్యపడినట్లు కనబడితే అనువు చేస్తాడని – దిటవుగా బొమముడితో అసూయ తెలిపే చూపులతో వాని కవ్వలి దిక్కు మొగమయి నడుస్తున్నాను. నాహృదయం కొట్లాడుతూంది – నాకన్నులు ముందుండీ వెనుక చూస్తున్నాయి – చూడడానికి తెగ సాగుతున్నాయి. నా కెదురుగా ఎడపదడప వచ్చే వారి ముఖాలు పరిచితము లేమో పలుకరిద్దామని బెదరు బెదరుగా చూస్తున్నాను. ఎంత ప్రొద్దయిందో. నా అత్త ఏమను కుంటుందో – కూర వేళ కందించ లేక పోతానేమో – అక్కడక్కడ కాపురపు టిండ్లున్నా యా వీధిలో. సందడి తక్కువ. నిర్మానుష్యం కాదు గాని అంత సందడి దాటి వచ్చిన నాకా వీధి బేచిరాకు గ్రామం లా కనబడింది. తారస పడ్డ ఆ ఒకరిద్దరు వ్యక్తులూ కూడా నా కపరిచితులే. ఆ మాయలాడు – ఆదొంగ– ఆ దోపిడి గాడు – ఆపోకిరీ – నావెనుక బరువుగా నా క్రీనీడ పట్టి నన్ను లాగు తూన్నట్ట ని

పించింది. నా మెడ విరిగినట్టు వెనుకకు వంగింది. అక్కడకు దృష్టులు కూడా మూతపడి పోతూ న్నట్ట నిపించింది. ఒగర్పుతో ఒర్పుతో మెల్లగా ఆ యింటి మెట్లె క్కేను — వెనుకనున్న వాడు నన్ను దాటిపోతే తిరుగా నాత్రోవను పోదామనీ, లేదా వాడే మేనా అతిచరిస్తే కేక వెట్టి ఆయింటిలో చొచ్చి తల దాచుకుందామని — సజ్జ దించి ఇంటిలోకి చూచేను — ప్రక్క సావిట్లో ఎవరో ఇరువురు మాట లాడుతూన్న చడి వినబడింది. కొంచెం ధైర్యం తెచ్చుకొని సజ్జ నేలను బెట్టి, రస్తా వైపు తిరిగి చూతునూ! నన్ను తగుల్తూ నడగొండలా నిలచేడు వాడు. నేను బావురు మని కేక పెట్టి ఇంటిలోకి పారిపోవ సంసిద్ధనై సజ్జ అంటించు కుందికి వంగేను. వాడును నాచేరువనే నిలచి నా పైట చెరగు పట్టుకొని తన వైపు బలంగా లాగేడు—అమ్మో! అమ్మో! అని నేను కేక వేసి నేలకొరగేను "ఏమది? ఏమది?" అన్న ప్రశ్న దివ్యవాణిలా వినబడింది నాకు — పైటచెరగు వాని పట్టు నుండి విడిపించికొన పెనగు లాడుతూ వానిని తిడుతున్నాను. వాని దుండగమును దూషిస్తున్నాను. ఇంతలో చిన్నా పెద్దా పదిమంది దాకా మమ్మును చుట్టేరు. వాడు నా పైటచెరగు వదల్లి సజ్జ అందుకొన్నాడు — ఈ త్రోపులాటలో గుడ్లుచితిగి పోవునో ఏమో అన్న భయంతో నేను సజ్జ విడువక సున్నితంగా వానితో పెనగు లాడుతున్నాను — ఆ యింటిలో నుండి ఒకపండుగడ్డపు ముసలివానితో నొక యువకుడు వచ్చి — అధికారికారవముతో కంఠ మెత్తి వానిని వారించి సజ్జ విడిపించి — "ఏమిరా నీ దుండగము — ఇలా గ తిచరించడాని కిది గ్రామను కున్నావా అడవ నుకున్నావా?" చూపరులలో నొకని నుద్దేశించి "ఓయీ నీవు పోయి — పోలీసు వానిని తీసికొని రా. వీనిని శిక్షించ వలసి ఉంది" అని ఆముసలి ఆతడు అన్నాడు.

వాడ తిధైర్యంగా జంకుకొంకు లేక ఆముసలినీ నన్నూ చూపరులనూ హెచ్చరికతో చూచి, "పోలీసు జరూరే! వాని ప్రసక్తి లేకుండ కార్యము చక్క బెట్టుకుందాము — ఆడుది గదా యని జాలి విచారించేను. ఇది నన్నే మోసగించి పోతూంది—" అన్నాడు. నా ముఖాన ఆశ్చర్యభయాలు పట్లీలు కొడుతున్నాయి. నోసటి మధ్యం వడకింది — నోరెండి పోయినట్టు నాల్క పిడుచ గడుతూంది.

"ఆడుదాని నొంటిగ చూచి అతిచరింప బోయిన నీ పప్పేమి చిమిడింది రా? బడుగా?" అని ఆముసలి వాడు గద్దించేడు — "ఆ! వీని చూపు చూడరా. సూది మొనతో పొడిచేదునా వీని కన్నుల" న్నాడు చూపరులలో నొకడు.

"ఆడుతోడు లేదా? అదే ధర్మమా?" అంది ఒకతె — ఎవరికి తోచినట్ల వారాడుతున్నారు. నేను కూలబడే ఉన్నాను, వాని మాటలకు భయపడి.

వాడు:—ఏమిటయిందా? ఏమయినా అవుతుంది. వేటకాడు మెత్తని వాడయితే లేడి మూడుకాళ్ళ పరుగెడుతుంది కాదూ? ఏమే! నంగనాచీ! ఏమీ ఎరుగనట్టు మిడుతూ మిడుతూ చూస్తావేం — చెప్పు 'ఏం చేసేవో! ఎంత సాహసం' ఏనుగంత మనిషిని నేను — పలుకోటి ప్రజ. పట్టపగలు — అబ్బ — (తూనీగలా గెగిరి వస్తూంది. దీన్ని కలుసుకునే సరికి నాకు కాళ్లు పట్టుదప్పినవి — అబ్బ! నీవేమి ఆడు

అంకేవేస్తూ వుంటే భూమి గజగజలాడడము మొదలు పెడుతున్నది.

సాయంత్రము అవుతున్న కొద్దీ కొండకు ప్రభలు వస్తూ వున్నవి. ఆ ప్రభల బండ్లకు ముందు వాయిస్తున్న తప్పెట్లకు కొండలు బద్దలు అయిపోతున్నవి. ఆ కొండలలో అక్కడక్కడ రాళ్లుకూడా కాస్తకాస్త కదిలి కిందికి జారుతున్నవా అన్నట్టుగా వుంది. ఇంత మహాజనములో యే ఒక్క పురుషుడుకానీ యేఒక్క స్త్రీకానీ యింత భోజనము చేసినట్టు కనుపించడములేదు. బ్రాహ్మణసత్రములో సాయంత్రము వంట ఆరంభమయింది. అంటే రాత్రి లింగోద్భవ కాలములో అభిషేకములు చేసుకొన్న తర్వాత ఆకలికి నిలవలేని స్త్రీ శిశువులకోసము వంటచేస్తున్నారు.

ఈ చిత్రమంతాచూస్తూ విచారిస్తూ రంగనాయకమ్మ ఆమె ప్రియుడూ నడుస్తూ నడుస్తూ ఒకచోటికివచ్చినారు. అక్కడ భట్రాజులు పోట్టేళ్ల నాడిస్తున్నారు. ఆపోట్టేళ్ల క్షాత్రానికి రంగమ్మగుండెలు గుబగుబలాడము మొదలుపెట్టినవి. ఆరక్తప్రవాహము ఆమె చూడలేకపోయింది. ఆ పోట్టేళ్ల వెంట వున్నరాజులు రాక్షసులలాగా తోచినారు. అంత సాధుజంతువులు అంత క్షాత్రముతో పోట్లాడడము రంగమ్మకు చాలా ఆశ్చర్యము కలిగించింది.

"రామూ - ఇది చూడలేను - పద" మన్నది. రంగమ్మ.

"ఏమి బాగాలేదా యీ పోట్టేళ్ల పోట్లాట?"

"అబ్బ అట్లాంటిది నేను చూడలేను......రామూ ఇది తీరనాళా - ఏదయినా యుద్ధమా...?" అని అడుగుతూ వుంది. ఇంతలో వీరాంగముతో శరభ శరభ అని కేకలు వేసుకొంటూ మయిమరచిపోయి కొంతమంది కొండ మెట్లెక్కుతున్నారు. అయ్యంగారు జవాబుచెప్పలేదు. చెప్పినా వినిపించదు.

కొండమీదికి వెళ్లినారు. అక్కడ పోలీసులు రెండో యమభటులులాగా పనిచేస్తున్నారు. జనము క్షణక్షణానికి వృద్ధిఅయిపోతున్నది. పూర్వము వీరభద్రుడు పుట్టినప్పుడు ప్రతి చెమటబిందువుకు ఒక్కొక్క యోధుడు పుట్టుకొని వచ్చినాడుట. అక్కడ దేవాలయములో వున్నస్థలం చాలదు. హరహరా అనడమూ యిన్ని నీళ్లుపోయడమూ - పలాయనము కావడమూ. అంతే.

చుట్టూ పోలీసు ఘాటు కాపలా వున్నా అయ్యంగారూ రంగమ్మా నలిగిపోతున్నారు. ఇక ఉండడానికి చోటులేదు. ఏమూలనయినా వైష్ణవాలయములో వుండే శృంగారగోష్టి వుంటుందేమో అని అయ్యంగారు వేయికళ్లతో కనిపెడుతున్నాడు. ఆ దుమ్ములో - ఆధూళిలో - ఆ యెండలో - ఆ వృషభ గర్జనాలలో - ఆ కనకతప్పెట్ల చప్పుళ్లలో - చెవులు గింగురెత్తిపోతూవుంటే - ఉదయం నుంచి అన్నములేక అల్లాడిపోతూవుంటే - యిన్ని నీళ్లు తప్ప నాకేమీ అవసరములేదని ఆ రుద్రుడు అక్కడ శిలాకృతిలో వుంటే - కాముక వ్యాపారమా? పయిగా రుద్రుడిభార్యకయినా ఆ కొండకోనలో తావులేకపోతే కాముక వ్యాపారానికి తావువుంటుందా!

రంగమ్మ పుట్టి బుద్ధెరిగిన తర్వాత యిటువంటి దేవుణ్ణి గురించి వినలేదు. ఇటువంటి దేవాలయము ఒకటి యీ ప్రపంచములో వుందని వూహించనయినా లేదు. ఆమెకత్యాశ్చర్యము కలిగింది. లోపలికి వెళ్లి విగ్రహాన్ని చూడవలెననే సంకల్పము కలిగింది. అయ్యంగారున్నూ ఆమే లోపలికి వెళ్లినారు. అక్కడ బ్రాహ్మణుల వేదఘోష - కింద కనకతప్పెట్లను మరిపిస్తున్నది. అదంతా రౌద్రమో - భయానకమో - భీభత్సమో ఆయనకు బోధపడలేదు. స్తంభించి నిలుచున్నాడు. రంగమ్మకు కూడా ఆదృశ్యము ఏమిన్నీ అర్థము కాలేదు. అది విగ్రహముకాదు. ఆదొక నల్లటి పాత్రము. ప్రతివాడు రావడమూ యిన్ని నీళ్లు కుమ్మరించి సాష్టాంగపడి పోవడమూను.

చూసి చూసి "రామా యిక్కడ దేవాలయము లేదు కాబోలు" అని ప్రశ్నించింది.

"లేదట."

"ఎందు వల్లనో"

"సమస్తమూ త్యజించి యోగినీ యామినీ తనయిల్లాలుగా చేసుకొందామని స్థాణువురూపములో యిక్కడ కూర్చున్నారట."

"రామా దేవుడంటే యీ శివుడే దేవుడు, అనుకొంటాను."

"ఏం ఎందువల్ల"

"ఇక్కడ కేవలము భక్తి - ప్రపంచ విషయాలన్నీ యెటువంటివాడయినా మరిచిపోవలసిందే! ఆహా భోజనము లేకుండావుంటేనే దేవాలయానికి రావడానికి అర్హత......

"అల్లాగే"

"ఎంతమంది భక్తులు - నిజంగా తెలుగువాళ్లు యింత ధైర్యసాహసాలు కలవాళ్లంటే యిటువంటి దైవాన్ని కొలుస్తున్నందువల్లనే...

"అట్లాగే తోస్తున్నది."

ఇంకా ఏదో అంటున్నది. కాని అయ్యంగారికి వినిపించలేదు. అప్పుడు లింగోద్భవకాలం కొండంతా హరహర శబ్దాలతో ప్రతిధ్వనిస్తున్నది. కొండకింద కోడెల తలకెలకు భూదేవి గజగజలాడుతున్నది. వైదికుల వేదఘోషకు శశాంకుడు చాలాదూరమున్నాడు.

ప్రతి గృహస్థూ గృహిణీ తడిగుడ్డలతో స్వామికి ప్రణమిల్లి - తమతమ యిండ్లలో కొక్క కోడెపూడ - పాదము పెడితే వరహాలు రాలే కోడె - అడుగాడితే భూమిని గజగజలాడించేట్టు నడపడానికి ఒక కోటీశ్వరుడూ పుట్టవలెనని భక్తిశ్రద్ధలతో - తన్మయులయిపోయి కోరుతున్నారు. అక్కడ ఆ సమయంలో పరాంగనను కన్నెత్తి చూస్తే కాశీట్లో శిలాకృతిగావున్న గొల్లభామతో చేరవలసి వస్తుంది.

భూనభోంతరాళములు యీ కోర్కెలతో నిండిపోయినవి.

తన్మయత్వంలోవున్న రంగనాయకమ్మ రామయ్యంగారిని చూస్తూ అతని ముఖాన చెమటకు కారిపోతూవున్న నామాలను హఠాత్తుగా చెరుపుతూ "శివోహం, శివోహం - వోశిహం," అని ముమ్మారు స్మరించింది.

(ఈ కథ శ్రీ శ్రీనివాసశిరోమణి 1925-వ సంవత్సరములో వ్రాసినారు. ఆయన దక్షిణ దేశము చాలా భాగము తిరిగి వైష్ణవ దేవాలయములు, ఆ వైష్ణవ దేవాలయముల సంప్రదాయములూ కళ్లారా చూసిన తర్వాత దక్షిణ హిందూస్థానముకు మోక్షము రావలెనంటే వైష్ణవము నశించి పోవలెననే అభిప్రాయం కలిగి కథలు వ్రాసినారు. ఆ బాపతు కథలలో యిది మొదటది. వినోదినీ పాఠకులరుచి ననుసరించి ఆ బాపతువి యింకా కొన్ని కథలు ప్రచురింప దలచినాము)


ఇంగ్లీషులో కానీ
తమిళములో కానీ
తెలుగులో కానీ
ఏ పుస్తకము కావలసినను
మేము పంపగలము
ది ఓరియంటల్ బుక్ డిపో
మద్రాసు